విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 29 మార్చి 2024 8 పేజీలు

టీడీపీ తరపున రంగంలోకి 'మద్దిశెట్టి'

- ఐవీఆర్ సర్వేలో సానుకూలత
- టీడీపీలో చేరేందుకు లైన్ క్లియర్
- 31న చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరిక?
- దర్శి ఎమ్మెల్యేగా పోటీ
- మద్దిశెట్టి వర్గీయుల ఆనందం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : దర్శి నియోజకవర్గ రాజకీయం రోజుకో మలుపు తిరుగుతుంది. నిన్న మొన్నటి వరకు గరికపాటి వెంకట్, లక్ష్మీ, శిద్దా రాఘవరావుల పేర్లు మారుమ్రోగగా తాజాగా వైకాపాకు చెందిన దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేరు వినిపిస్తుంది. దర్శి వైకాపా ఎమ్మెల్యేగా ఉన్న మద్దిశెట్టి వేణుగోపాల్‌ను కాదని వైసీపీ అధిష్టానం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే టిక్కెట్టును కేటాయించింది. దీంతో వైకాపాపై అసంతృప్తితో గత కొన్ని రోజులుగా వైకాపాకు దూరంగా ఉంటున్నారు. గడిచిన ఐదేళ్లలో మద్దిశెట్టి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆ నియోజకవర్గంలోని పార్టీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం మద్దిశెట్టికి ఇష్టం లేకపోవడంతో వారిద్దరి మధ్య చిన్నచిన్నగా మొదలైన గొడవలు, విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో మద్దిశెట్టిని వైకాపా పక్కనపెట్టి బూచేపల్లిని ప్రోత్సహించింది. వచ్చే ఎన్నికల్లో కూడా వైకాపా నుంచి బూచేపల్లికి అవకాశం కల్పించడంతో మద్దిశెట్టి రగిలిపోయారు. ఎలాగైనా దర్శి నుంచి ఏదో ఒక పార్టీ తరపున బూచేపల్లిపై పోటీ చేసి తన సత్తాను చాటుకోవాలని ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇదే క్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడింది. మద్దిశెట్టి కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. 2004లో ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన మెగస్టార్ చిరంజీవితో మద్దిశెట్టికి సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి దాదాపు 28 వేల ఓట్లకు పైగా సాధించారు. ఆ క్రమంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. తదనంతరం వైకాపాలో చేరడం, దర్శి నుంచి పోటీ చేయడం ఎమ్మెల్యేగా గెలవడం తదనంతరం ఆ పార్టీ నిర్ణయాలను విభేదించి బయటకొచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మద్దిశెట్టి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. దర్శి నుంచి శిద్ధా రాఘవరావుకు తెలుగుదేశం పార్టీ మొదటిలో మొగ్గు చూపింది. తరువాత శిద్ధా రాఘవరావు వెనక్కు తగ్గడంతో మద్దిశెట్టికి దర్శి టిక్కెట్టు కేటాయిస్తే ఎలా ఉంటుందనే దానిపై తెలుగుదేశం ఐవీఆర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో మద్దిశెట్టికి సానుకూలమైన అభిప్రాయాలు వచ్చాయి. గత రెండు రోజుల క్రితం నారా లోకేష్‌ను కూడా మద్దిశెట్టి సోదరులు కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. తమకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం దర్శి నుంచి వైకాపాలో పోటీలో ఉన్న బూచేపల్లిని ఎదుర్కొవడానికి దీటైన వ్యక్తి మద్దిశెట్టి అని అభిప్రాయానికి చంద్రబాబు నాయుడు, లోకేష్ వచ్చినట్లు మిగతా 2 లో ...

పెళ్లి వాహనం బోల్తా - ముగ్గురు మృతి

- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- మృతులు కందుకూరుకు చెందిన వారిగా గుర్తింపు
- నిద్రమత్తు, అతివేగమే కారణమంటున్న పోలీసులు

వివరాలు 6 లో.

ఓటర్లకు అసౌకర్యాలు కలుగకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్

2లో

31న బాపట్లలో చంద్రబాబు బహిరంగ సభ

- టీడీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు వేగేశన, తెన్నేటి
- విజయవంతం చేయాలని కూటమి క్యాడర్‌కు పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 31వ తేదీన టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాపట్లకు రోడ్ షో ద్వారా చేరుకుని బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ సంయుక్తంగా తెలిపారు. బాపట్ల పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండు లక్షల మెజారిటీతో గెలుపొందనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారని ఆయన అన్నారు. దేశంలో ప్రధానిగా మోదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడటమే ఎన్‌డిఎ ప్రధాన లక్ష్యం అన్నారు. కరోనా టైంలో దేశంతో పాటు అనేక దేశాలకు మందులు, వ్యాక్సిన్‌లు ఉచితంగా అందించి ప్రపంచ దేశాలకు మోడీ భారతదేశ ఖ్యాతిని మరింత చాటి చెప్పారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మిగతా 2 లో ...

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : చెక్ పోస్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ చెక్ పోస్టలలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి అవకాశం ఉన్న వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు జిల్లాలో ప్రస్తుతం మొత్తం 12 చెక్ పోస్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర జిల్లాల సరిహద్దులలో 9 చెక్‌పోస్టలు, జిల్లాలో అంతర్గతంగా ప్రధానమైన ప్రదేశాలలో మరో 3 చెక్ పోస్టలను ఏర్పాటు చేశామన్నారు. చెక్ పోస్టలలో రోజువారి మూడు షిఫ్టులలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ 24 గంటలు అప్రమత్తంగా వుండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీరు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకుంటారన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ. 50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహనాల తనిఖీల సమయంలో చెక్‌పోస్ట్ పోలీసులకు సహకరించాలని తెలిపారు. జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, నగదు,ప్రలోభాలకు గురిచేసే వస్తువుల రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది చెక్ పోస్టలలో విధులు నిర్వహించాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి ఎక్కువ నగదును తరలిస్తుంటే వాటిని సీజ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. తరలించే నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభపెట్టె వస్తువులను సీజ్ చేస్తున్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు : దామచర్ల సత్య 3 లో..

సీఏఏ అమలు యత్నాలను అడ్డుకుందాం
సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, లోక్‌సత్తా పార్టీ నేతల పిలుపు 8 లో..

కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా అబ్దుల్ సలాం

విశాలాంధ్ర-మార్కాపురం : కాంగ్రెస్ పార్టీ మార్కాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా న్యాయవాది అబ్దుల్ సలాం నియమితులయ్యారు. గురువారం నాడు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ తుమాటి బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిలమ్మ, ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి,పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-కనిగిరి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం పోలీసులు కనిగిరి పామూరు బస్టాండ్‌లో లారీలను, కార్లను, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాల, కార్ల వాహనాల డిక్కీ వెనుక భాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల అతనీ కార్యక్రమంలో కనిగిరి ఎస్సై తిరివీధి త్యాగరాజు, హనుమంతుని పాడు ఎస్సై శివ నాగరాజు కేంద్ర బలగాలు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గురువారం వార్షిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ వాతావరణం, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చెస్ వసూలుకై,సభ్యత్వ నమోదు కు కృషి చేయాలని సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఏ ప్రసాద్ ,సామాజిక సేవ కార్యకర్త తెలగతోటి శామ్యూల్ పాల్గొన్నారు.

టీడీపీ తరపున రంగంలోకి 'మద్దిశెట్టి'

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఖరారు చేశారు. పెండింగ్‌లో ఉన్న దర్శి కూడా అభ్యర్థులను ప్రకటించాల్సిన నేపథ్యంలో మద్దిశెట్టికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. గత కొన్ని రోజుల నుంచి నియోజకవర్గానికి దూరంగా ఉన్న మద్దిశెట్టి నేడు దర్శికి రానున్నట్లు సమాచారం. ఈ నెల 31న మార్కాపురంలో చంద్రబాబు నాయుడు ప్రజాగళం కార్యక్రమం ఉంది. చంద్రబాబు నాయుడు సమక్షంలో మద్దిశెట్టి, వారి సోదరులు, వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు

జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. 14,525 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లు 8,633 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని నియోజకవర్గాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల వారీగా వీల్ చైర్స్ ఏర్పాటుపై ఆర్‌ఓల నుంచి నివేదిక తెప్పించు కోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు తప్పనిసరిగా ర్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లు సులభతరంగా ఓటు వేసేలా స్నేహపూర్వక వాతావరణం కల్పించాల్సిన ప్రాథమిక బాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. సక్షం యాప్‌లో వృద్ధులు, దివ్యాంగులు తమ పేర్లు ముందస్తుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. హోమ్ ఓటింగ్ విధానంపై ఆరు నియోజకవర్గాలలో అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే సదరు ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పిడబ్ల్యూడి ఓటర్ల నోడల్ అధికారి గుణశీల, డీఈఓ నారాయణరావు, డిఆర్‌డిఏ పిడి వై.పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అసౌకర్యాలు కలుగకుండా

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-శింగరాయకొండ : ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఒంగోలు మరియు శింగరాయకొండలలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ముందుగా ఒంగోలులోని శర్మ కాలేజీ, సెయింట్ థెరిస్సా హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఓటర్లు, కేంద్రంలోకి వచ్చే వారికి, ఓటు వేసి వెళ్లే వారికి ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు, వాహనాలపై వస్తున్న వారికి పార్కింగ్ సదుపాయము, వీటిని తెలియజేసేలా సైన్ బోర్డులు, దివ్యాంగులు మరియు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సౌకర్యాల కల్పన, ఓటరు ఐ.డి. స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ఓటరు ఐ.డి. స్లిప్పులను సకాలంలో అందరికీ అందేలా చూడాలని బి.ఎల్.ఓ.లకు స్పష్టం చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి, ఏజెంట్లకు సీటింగ్ సదుపాయం పైనా ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన వెంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, తహశీల్దార్ సుజన్, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం శింగరాయకొండలోని మూలగుంటపాడు హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎండల దృష్ట్యా ఓటర్లకు, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించినందున ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, భద్రతాపరంగా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

చెక్‌పోస్ట్ తనిఖీ :

ఉలవపాడు-శింగరాయకొండ మధ్య ఉన్న జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెల్లూరు వైపు నుంచి జిల్లాలోకి వస్తున్న వాహనాలను చెక్‌పోస్టును సిబ్బంది తనిఖీ చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. నిర్దిష్ట సమయం ప్రకారం తనిఖీ వివరాలను నమోదు చేసే రికార్డులను కూడా కలెక్టర్ పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి, తెల్లవారు జామున జిల్లాలోకి ప్రవేశించే వాహనాల తనిఖీ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎం.పి.డి.ఓ. నగేష్ కుమారి, తహశీల్దార్ భవానీ శంకర్, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

31న బాపట్లలో చంద్రబాబు బహిరంగ సభ

(మొదటిపేజీ తరువాయి)

200 రూపాయలు ఉండే కరెంట్ బిల్లులు, వైసీపీ ప్రభుత్వంలో ఆరువందల రూపాయలకు పైచిలుకు దాటిం దన్నారు, రాష్ట్రాభివృద్ధి, ఆర్థిక సంబంధమైన విషయాల్లో యువతను కార్యో న్ముఖులను చేయాల్సిన వైసీపీ ప్రభుత్వం నాశిరకమైన మద్యానికి బానిసల్ని చేసి వారి ఆరోగ్యాలతో ఆటలాడుతోందన్నారు. అనంతరం బాపట్ల నియోజక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా, సంక్షేమ పాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసిపని చేస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాబోతుందని, అందుకు అనుగుణం గానే కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పని చేస్తున్నా యన్నారు. దుష్టపాలనను అంతమొందించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసే ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని ఆయన అన్నారు. పోలీసు శాఖలో ఎన్నో ఉన్నత పదవులను చేపట్టి నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయల్లోకి రావడాన్ని రాష్ట్రానికే శుభ సూచకమన్నారు. అవినీతి పరుడ్ని ఇంటికి పంపి బాపట్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నరేంద్ర వర్మ అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈనెల 31వ తేదీ ఆదివారం జరగబోయే చంద్రబాబు నాయుడు గారి రోడ్ షోను జయప్రదం చేయాలని కూటమి పార్టీల శ్రేణులకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ, జనసేన బీజేపీ పార్టీలు పని చేస్తాయన్నారు. ఇంతటి అరాచకపాలనను గతంలో తానెన్నడూ చూడలేదని జగన్‌రెడ్డి పాలనపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. అందుకు అనుగుణంగా కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు కార్యాచరణను సిద్ధం చేయనున్నట్లు లక్ష్మీ నారాయణ ప్రకటించారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శివన్నారాయణ మాట్లాడుతూ అవినీతి పాలనకు చరమగీతం పాడటానికి మరెన్నో రోజులు లేవన్నారు. ఎన్డీఏ కూటమి త్వరలోనే అధికారం లోకి రానుందన్నారు, చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొలుత పార్టీ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్‌రెడ్డి, టీడీపీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాడికొండ దయాబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సెలగల రాజశేఖర్ బాబు, బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీను, బాపట్ల పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి విన్న కోట వీరయ్య నాయుడు, బాపట్ల పట్టణ నాయకులు షేక్ కరిముల్లా, బాపట్ల జన సేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి యేసు బాబు, పిట్లలవానిపాలెం జనసేన మండల ప్రెసిడెంట్ హుస్సేన్ బేగ్ (దాదా) బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పిట్లలవాని పాలెం బీజేపీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస రాజు, కర్లపాలెం బీజేపీ మండల అధ్యక్షులు సాంబశివారెడ్డి, బీజేపీ బాపట్లరూరల్ అధ్యక్షులు కొమ్మినేని సూర్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు : దామచర్ల సత్య

విశాలాంధ్ర-సింగరాయకొండ : చంద్రబాబు నాయుడు 2024 లో ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మండలంలోని పాకల, ఊళ్ళపాలెం, బింగి నపల్లి, మూలగుంటపాడు గ్రామాల్లో నిర్వహించిన ఆత్మీయ సదస్సులో గురు వారం ప్రత్య పాల్గొన్నారు. సత్య మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడిందని, వైసీపీ అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగా పడ్డారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకార కుటుంబాలకు ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం హయాంలో మత్స్యకార కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా స్వామిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ముద్ర చెరగనిదని అన్నారు. యువత ఉపాధి అవకాశాలు కలగాలన్న, మహిళలు స్వచ్ఛందంగా ఎదగాలన్న, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై దాడులు ఆగాలన్న, రాష్ట్రంలో పరిశ్రమలు రావాలన్నా, నిత్యవసర ధరలు అదుపులో ఉండాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, సందాని భాష, గాలి హరిబాబు మించల బ్రహ్మయ్య, గాంధీ చౌదరి, కూనపనేని సుబ్బారావు, చంటి సుదర్శితో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాలకు 201 మంది ఎంపిక

విశాలాంధ్ర-అద్దంకి : ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు నిర్ధారణ వైద్యపరీక్షలలో 201మంది ఉచిత ఉపకరణాలు అందుకొనుటకు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వారికి త్వరలో ఉపకరణాలను అందజేస్తామని సమగ్ర శిక్ష సహిత విద్య బాపట్ల జిల్లా సమన్వయకర్త మట్టా జ్యోత్స్న తెలిపారు. గురువారం స్థానిక భవిత కేంద్రం నందు రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయం ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. జ్యోత్స్న మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు భవిత కేంద్రం ఒకవరం లాంటిదని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్యులు ఆడియాలజిస్టు ఎన్.నివేదిత, ఆప్టోమెట్రిస్ట్ జి.లాస్యయాదవ్, సైకాలజిస్ట్ నాగకోటేశ్వరరావు, ఫిజియోథెరపిస్టు చైతన్య, ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు సుధాకరరావు, గంగాధరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు, ఐఈఆర్‌టిలు కొంగల శ్రీను, పాలపర్తి యోనా, రమణారెడ్డి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో గాయం తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఒంగోలు పట్టణంలోని ఏవన్ కన్వెంక్షన్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జి నూకసాని బాలాజీ కుమారుడు హర్ష, పెళ్లి కుమార్తె యోగ శ్రీలా వివాహ మహోత్సవానికి హనుమంతునిపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు చావలి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సానికొమ్ము

నూకసాని బాలాజీ కుమారుడు హర్ష, పెళ్లి కుమార్తె యోగ శ్రీలా వివాహ మహోత్సవానికి హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు గాయం రామిరెడ్డి చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి,పగడాల శ్రీరాములురెడ్డి, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన పాకల విద్యార్థిని

విశాలాంధ్ర-సింగరాయకొండ : జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు పాకల విద్యార్థిని ఎంపికైనట్లు పాకల ప్రధానో పాధ్యాయులు డి.వి. ఎస్ ప్రసాద్ గురువారం తెలిపారు. పాకల విద్యార్థిని కె.సిపోరా గత నెల 21 నుంచి 23 వరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన 49వ ఆంధ్ర రాష్ట్ర అంతర జిల్లాల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొనిప్రతిభ కనబరచి ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ఎంపికైందని వ్యాయామ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఈ నెల 31నుంచి వచ్చేనెల 3వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరములో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనున్నది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పాకల విద్యార్థినిని రాష్ట్ర కబడ్డీ అధ్యక్షులు జి.వెంకట రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు యన్. అర్జున రావు కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెరుకూరి పుల్లయ్య ,కబడ్డీ క్రీడాకారులు పి.రామ చంద్రరావు, టి పద్మారావు, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, బి సోమిరెడ్డి,ఎం కోటేశ్వరరావు, కె.రమణా రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

పేదల పక్షపాతి జగనన్న కల్లూరి, యాదాల

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లూరి రామిరెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని అంకాలమ్మ వీధి ఎస్టి కాలనీలో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి సృష్టించి పేద బడిగా బలిగే వర్గాల ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగనే కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కనిగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా గద్వాల నారాయణ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, మాదిరెడ్డి నారాయణ రెడ్డి, అంబటి కొండారెడ్డి, అబ్దుల్, ఇర్రి కృష్ణారెడ్డి, గయాజ్, రుసుం మీరావాలి, టీచర్ నాయబ్ రసూల్, ఇర్రి వినోద్, యాట రాఘవేంద్ర, పుట్లూరి శివ, పుట్లూరి తిరుమల, ఓగురు ఏడుకొండలు అంజి, సుహాషిణి పాల్గొన్నారు.

పసుపు జెండా ఎగరాలి - పల్లె పల్లెకు వెలుగు రావాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలోని ఉమ్మనపల్లి పంచాయితీలో అగ్రహారం కొత్తూరు గ్రామంలో కనిగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్డీఏ కూటమిఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ క్యాలెండర్ పంపిణీ చేస్తూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, మువ్వా రంగసాయి యాదవ్, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, సర్పంచ్ కూడలి దశరథ, పగడాల శ్రీరాములురెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, పోతురాజు వీరాబ్రహ్మం, పెంచికల రామకృష్ణ, కూరాకు బాల నారాయణ,సూరిశెట్టి శివ, చలికినీడి రాజేష్, బేతం ఏ స్కేల్ పాల్గొన్నారు.

దేశంలో ఫార్మా రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుంది

బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : దేశంలో ఫార్మా రంగం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని బాలనగర్ నైపర్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులను, సదుపాయాల గురించి సంస్థ ఇంచార్జి డైరెక్టర్ నండూరి శ్రీనివాస్, అలాగే విద్యార్థులను డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఒక ఫార్మా కంపెనీ అధినేతగా సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు. భారతదేశంలో ఏడు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్ ఐ పీ ఇ ఆర్) ఉన్నాయని అన్నారు దేశంలో ఔషధ విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ రసాయ నాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ సంస్థలను స్థాపించిందన్నారు. ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధిని సాధించవచ్చని రాబోయే రోజులలో ఆ విధంగా తమ కార్యాచరణ ఉంటుందని డాక్టర్ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

CHANGE OF NAME

I,(Old Name) **Y.GAYITHRI,** Spouse of No.15328451F, Rank HAV **YARRAM SRINIVASA REDDY,** Residing at Door No.1-138, Pedda Jagarlamudi (Village and Post),Yaddanapudi(Md),Prakasam (Dt.), Andhra Pradesh-523169, have changed my Name to (**New Name**) **YARRAM GAYITHRI,** vide affidavit dated 28-03-2024 sworn before Notary T.Ashok Babu, Guntur-1 (A.P).

SHAMS UL ULOOM COLLEGE OF EDUCATION

Recognised by N.C.T.E and Affiliated to Andhrakesari University, Ongole

Ongole Road,podili523240 Prakasam Dt. Andhrapradesh

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic year 2023-2024

Category A Seats 75	Total Vacancies
Category B Seats 25	100 +10(E.W.S)

Apply along with relevant certificatea copies should submit in the college office on any working day by online in college website/post/mail on or before 02.04.2024 for selection of Candidates.

Note:- Preference will be given to the A.P. State Candidates and left over seats will be allotted to the other State Candidates.

Cell: 9490377760,9490386895 Secretary & Correspondent

CHAITANYA COLLEGE OF EDUCATION

(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University), Ongole , A.P)

Darimadugu (v) Markapur (M) Prakasam (Dt) A.P. Code: IEMP

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic year 2023-2024

Category A Seats 74	Total Vacancies
Category B Seats 25	99+10(EWS)

Apply along with relevant certificates copies should submit in college office on any working day by online in college website /post/mail on (or) before 02.04.2024 for selection of Candidates.

Note: Preference will be given to the A.P. State Candidates and left over seats will be allotted to the other State Candidates.

Cell: 9440266134 Secretary & Correspondent

సాయుధ బలగాల కవాతు

విశాలాంధ్ర-అద్దంకి : ప్రతి పౌరుడు నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అద్దంకి పట్టణ సీఐ కృష్ణయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నామనే భరోసా ఇచ్చేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గురువారం అద్దంకి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైలవరం, ఉప్పలపాడు, వెంపరాల, చక్రాయపాలెం గ్రామాలలో సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు (బి.ఎస్.ఎఫ్) పోలీస్ అధికారులు, సిబ్బంది కవాతు నిర్వహించారు. సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించు కొనుటకు పోలీసువారు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని, ప్రతి పౌరుడు నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సీఐ విజ్ఞప్తి చేశారు.

సునాద్ కుటుంబ సభ్యులకు విరాళం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని రాజగోపాలరెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎల్ఆర్ సునాద్ కుటుంబ సభ్యులకు యుటిఎఫ్ సంఘీభావ విరాళం ఒక లక్ష యాభై వేల రూపాయలు చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. సునాథ్ విధి నిర్వహణలో భాగంగా ఈనెల 14వ తేదీన పాఠశాల నుండి విధులు ముగించుకొని ఇంటికి వెళుతూ మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సునాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోగుల కోటేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా బాధ్యులు సుద్దపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, రాజశేఖర్, డివిజన్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు, యుటిఎఫ్ ముళ్ళమూరు మండల శాఖ అధ్యక్షుడు కావూరి దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన

విశాలాంధ్ర-సింగరాయకొండ : అంగన్వాడి కార్యకర్తలు ఓటుపై అవగాహన కార్యక్రమం సింగరాయకొండ మండలం పాత సింగరాయ కొండ గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రలోభాలకులోను కాకుండా ప్రతి ఒక్కరూ ఓటుని వినియోగించుకోవాలని తెలిపారు. ఎం.ఎస్.కె పి. అరుణ కుమారి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గురువారం మండల టీడీపీ రైతు అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి మనవరాలు, మారం రెడ్డి పరమేశ్వర్‌రెడ్డి కుమార్తె దివ్య వివాహ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని పెళ్లి కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుందురు నారాయణరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, పగడాల శ్రీరాములు రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో 30 వైసీపీ కుటుంబాలు మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మరియు మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి అయిన కందుల రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అంగిరేకుల చిన్నోడు, అంగిరేకుల కాశయ్య, లోలా శ్రీను, పొడతరపు ఏడుకొండలు, తమ్మిశెట్టి లుదియా, తమ్మిశెట్టి వెంకటలచ్చుమ్మ, బందారు వెంకటరత్నం, బందారు వెంకటరమణ, బందారు అల్లూరయ్య, ఏరువా మాల కొండయ్య, అంగిరేకుల నాగయ్య, తమ్మిశెట్టి భాగ్యలక్ష్మి,వేల్పుల శ్రీను, బాలకోటమ్మ తదితరులు కలిసి సుమారు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరంతా మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి మంచి క్రమశిక్షణ, పట్టుదల, నియోజకవర్గం అభివృద్ధి కోసం అధికారం ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో శంఖారావం పూరించి, ఎలాంటి పక్షపాత వైఖరి లేకుండా ప్రజలకు సమన్యాయం చేయగల వ్యక్తిని, ఆయన వెంట ఉండి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల పని చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి చరమ గీతం పాడి సుపరిపాలనను తెచ్చుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, టి వెలిగొండ రెడ్డి, రావి భూపాలరెడ్డి, పి గోపీనాథ్ చౌదరి, మండ వెంకటరెడ్డి, మేకల చిన్న అచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, కందుల విగ్నేష్ రెడ్డి, కుందూరు కాశిరెడ్డి, సంబుల లక్ష్మయ్య, బుడ్డ పల్లి గ్రామ నాయకులు సంధ్యాల కాశయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మరోసారి వైసీపీకి అధికారం ఇవ్వండి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కనిగిరి నియోజవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. గురువారం హనుమంతునిపాడు మండల పరిధిలోని కూటగుండ్ల పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు,ఓటు వేసి గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. సీఎం జగన్ చేసిన మేలులను చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సర్పంచ్ గాలం రామకృష్ణ, యక్కంటి శ్రీనివాసులరెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, గాయం వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి, గురు ప్రసాద్,కాటంరాజు, మద్ది తిరుపతయ్య, కటికల వెంకటరత్నం,నాలి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నారాయణ స్వామి, వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, గొబ్బిల్ల శ్రీను, నాగార్జునరెడ్డి, మోహన్‌రెడ్డి, జీవన్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం బీసీల కొరకు ప్రవేశపెట్టనున్న పథకాలపై బీసీ, టిడిపి నాయకులు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. గురువారం మండలంలోని వెలిగండ్ల టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ బీసీల కొరకు ఇవ్వబోయే పథకాలపై విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలలో బీసీలకు తెలుగుదేశం పార్టీ అందించబోయే పథకాలపై గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించాలని కోరారు ఈ క్రమంలో మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీను మాట్లాడుతూ బీసీల కొరకు పుట్టిన పార్టీ తెలుగుదేశం అనీ టిడిపిలో బీసీలు ఓసీలకు సమానంగా రాజకీయ పదవులు కల్పించబడ్డాయని అన్నారు గతంలో ప్లాన్ నిధులతో లక్షల రూపాయలు పొందారని గుర్తు చేశారు వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాయమాటలు చెప్పి బీసీలను నట్టేట ముంచారని గుర్తు చేశారు నేడు పీజీ, డిగ్రీ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీకి 4వేల రూపాయలు పెన్షన్ బీసీలపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కొరకే వినియోగించడం జరుగుతుందని బీసీ విద్యావంతులు మేనిఫెస్టోని క్షుణ్ణంగా పరిశీలించి ఆ సామాజిక వర్గాలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, బిసి మండల అధ్యక్షులు బాలకోటయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యత్తనపూడి సాల్మన్ రాజ్,కొండు విజయభాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగా కాశయ్య, మండల అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, చందా బాలకాశిరెడ్డి, వేన్నా రమణారెడ్డి ,బొబ్బ భూపాల్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు డి.ఎస్.పి ఎం కిషోర్ కుమార్ సూచించారు. గురువారం అమ్మనబ్రోలు, రాపర్ల, మాచవరం, కనపర్తి, నాగులుప్పలపాడు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను డి.ఎస్.పి కిషోర్ కుమార్ తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డీఎస్పి కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా సోదరభావంతో మెలగాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా అందరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని, ముఖ్యంగా ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డిఎస్పి కిషోర్ బాబు హెచ్చరించారు. కార్యక్రమంలో నాగులుప్పలపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, రెవెన్యూ, పోలీస్, అధికారులు పాల్గొన్నారు.

కారంచేడు టీడీపీకి కంచుకోట

- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించబోతుందని,కారంచేడు పసుపు జెండాకు కంచుకోటగా ఉందని, రానున్న ఎన్నికల్లో కారంచేడు నుంచే విజయభేరి మోగిద్దామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టీడీపీ కారంచేడు నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.ప్రజల కోసం ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.నాయకులందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుంద న్నారు.నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే మన విజయం కూడా ఖాయమైందన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని,అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.మన యువత భవితకు కావాల్సిన నమ్మకం,భరోసాని ఈ జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేడన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు కరెంట్ చార్జీలు పెంచారని,మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు.పేదవాడి కడుపు నింపి అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తామని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామని చెప్పారు ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు.తల్లికి వందనం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేల ఇస్తామన్నారు.అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ. 20వేలు అందజేస్తామని చెప్పారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని,18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు రూ. ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1500 ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుందన్నారు.బీసీ వర్గాలకు 50 ఏళ్ల నుంచి పింఛన్ అందజేస్తామని పేర్కొన్నారు.

మహిళలకు "కలలకు"రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్సీపీకి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు సంక్షేమం:నల్లపనేని

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే బీసీలకు సంక్షేమ పథకాలు సమృద్ధిగా లభించాయని మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అన్నారు.యద్దనపూడి టీడీపీ కార్యాలయం వద్ద జయహో బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో బీసీల సంక్షేమాన్ని విస్మరించి వారిపై దాడులు చేశారని బీసీలందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు.తెలుగుదేశం పార్టీ విజయానికి బీసీలందరూ కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును భారీ మెజారిటీతో గెలిపించి మూడోసారి శాసనసభకు పంపించాలని,హ్యాట్రిక్ సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో కనపర్తి నాగేశ్వరరావు,కస్టర్ ఇంచార్జ్ గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ,శివరాత్రి శ్రీనివాసరావు,కోయ సతీష్, ఈరపనేని వాసు,పోలూరు సింగయ్య,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సూరిశెట్టి సతీష్,అన్నవరపు వాసు బాబు అద్దంకి రామసుబ్బారావు తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఓటరన్నా.. మేలుకో..

- ఏప్రిల్ 15 వరకు నమోదుకు అవకాశం

విశాలాంధ్ర-కనిగిరి : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16వ తేదీన విడుదలైంది. ఐదోడ్లకు ఓసారి పాలకులను ఎన్నుకునే సమయం కూడా ఆసన్నమైంది. మనం వేసే ఓటు గెలుపోవటములను నిర్ణయిస్తుంది. ఒక ఓటు ఫలితం ఐదేళ్ల పాలన. ఇంత విలువైన ఓటు జాబితాలో ఉందో లేదో చూసుకోవాలి. లేకపోతే వెంటనే నమోదుకు దరఖాస్తు ఫారం-6 దరఖాస్తు చేయాలి. ఇందుకు ఏప్రిల్ 15వ తేదీ గడువు ఉంది. దరఖాస్తు చేసుకోకుంటే ,అర్హులైన జాబితాలో పేరు లేదని గుర్తించిన పోలింగ్ రోజు ఏమీ చేయలేని నిస్సాయ స్థితి ఏర్పడుతుంది.

ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి :

నియోజకవర్గంలోని వివిధ మండలాల ఓటర్లు అప్రమత్తంగా ఓటర్ జాబితాలో ఓటు ఉందో లేదని చూసుకోవాలి. ఓటు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలి. మీ సమీపంలోని వార్డు గ్రామ సచివాలయాల్లో లేదా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. గడువు ముగిసిన తర్వాత పెరిగిన ఓటర్లను తుది ఓటర్ల జాబితాకు అనుబంధంగా ప్రకటిస్తారు.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు :

హనుమంతునిపాడు మండల మొత్తం ఓటర్లు 22,926 అందులో పురుషులు 11,760 మహిళలు 11,126. వెలిగండ్ల మండలంలో మొత్తం ఓటర్లు 27,985 పురుషులు 14363 మహిళలు 13622. సిఎస్పురం మొత్తం ఓటర్లు 33,890 అందులో పురుషులు 17,207 మహిళలు 16,681. కనిగిరి మొత్తం ఓటర్లు 71,000 920 పురుషులు 36,3002 మహిళలు 35606, ఇతరులు 12 మంది. పీసీ పల్లి మొత్తం ఓటర్లు 28980 పురుషులు 14,724 మహిళలు 1425 పామూరు మండలంలో మొత్తం ఓటర్లు 51296 అందులో పురుషులు 25550 మహిళలు 25746 ఉన్నారు. కాబట్టి ఓటరు జాబితాలో ఓటు లేని వారు, కొత్తగా ఓటుకు నమోదు చేసుకుని యువతీ, యువకులు ఏప్రిల్ 15వ తేదీ లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం అధికారులతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమం చేపడుతుంది.

'ఉగ్ర' గెలుపునకు కృషి

- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ

విశాలాంధ్ర-కనిగిరి : ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుతోనే మాదిగలు అభివృద్ధి చెంది జీవితాల్లో వెలుగునిస్తుందని మాదిగ యువత భవిష్యత్ తరాలకు ఉగ్ర దిక్సూచిగా నిలుస్తాడని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడటమే కాకుండా వర్గీకరణ వైస్సార్ చివరి కోరికని ఆరోజు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ గురుంచి మాట్లాడకుండా మాదిగ జాతిని వంచించడం ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఎమ్మార్పీఎస్ సంఘీభావం తెలియజేస్తూ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పైకి ఒకలాగ కనిపిస్తాడు...లోపల దళితులను అనగదొక్కడమే ధ్యేయంగా కనపడిందన్నారు. చంద్రబాబు నాయుడు దళితుల కోసం 27 పథకాలు అమలు చేస్తే వాటిని రద్దు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉగ్రనరసింహారెడ్డి కంకణం కట్టుకుని సేవ చేస్తున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ మాదిగల అభివృద్ధికి అహర్నిశలు



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాశం మాదిగ, జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు తొరేటి ఆనంద్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షుడు రావినూతల కోటయ్య మాదిగ, బీజేపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉపాధి పనుల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో బి శంకరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఉపాధి పనులపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని, మిగతా గ్రామాల్లో పనులు ప్రారంభించాలని తెలిపారు. పనుల వద్ద కూలీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ఎండలకు టార్పాలిన్ పట్టలు వేసి నీడ కల్పించాలని, త్రాగేందుకు మంచినీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పని ప్రదేశాలలో కూలీలకు కొలతల ప్రకారం పనులు చేయించాలన్నారు. పండ్ల తోటలకుసంబంధించిన బిల్లులు వివరాలు ఈ నెల 31వ తేదీలోపు సంబంధిత కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సుబ్బారావు, ఏపీవో నాగరాజు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రామస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని బచ్చలకూర పాడు పంచాయతీలో గల మెట్టువారిపల్లిలోని పట్టాభి రామస్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం గ్రామానికి చెంది న కాసు వెంకటేశ్వర్‌రెడ్డి రూ.11,11,116లను ఆ గ్రామ పెద్దలకు అందజేశారు. ఆ గ్రామంలో జన్మించిన వెంకటేశ్వ రరెడ్డి విదేశా ల్లో ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆలయ అభివృద్ధికి తమ వంతుగా విరాళం అందిస్తున్నామన్నారు. కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవ లందిస్తున్నట్లు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. విరాళం అందించిన కాసును గ్రామ పెద్దలు అభినందించారు.

టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వైసీపీ పాలనలో ఆంధ్రరాష్ట్రం 20 ఏళ్లు అభివృద్ధిలో వెనకబడిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు.తూర్పు బజార్‌కు చెందిన కొనకంచి మురళి,గోపు వెంకట్రావు,విజయనగర్ కాలనీకి చెందిన వెంకట్రావు గంగయ్య పలువురిని ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తూర్పు బజార్‌లోని వినాయకుని గుడిలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఆంధ్ర రాష్ట్రానికి మంచి రోజులు వచ్చేలా దీవించాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తొండెపు ఆదినారాయణ,తాటి నాగేశ్వర రావు, కామినేని జనార్ధన్, షేక్ రజాక్,కమ్మ శివ నాగేశ్వరరావు,కాకొలు వెంకటేశ్వర్లు,రాయుడు స్వామి,చల్లగుండ్ల సుబ్బారావు కొనకంచి వీర రాఘవులు ,తొట్టెంపూడి భుజంగరావు మండవ కోటేశ్వరరావు పుట్టా అయ్యప్ప స్వామి, గొట్టిపాటి వెంకటరావు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్లి వాహనం బోల్తా-ముగ్గురి మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- మృతులు కందుకూరు వాసులుగా గుర్తింపు
- నిద్రమత్తులో అతివేగమే కారణమంటున్న పోలీసులు

నెల్లూరు జిల్లా కందుకూరులోని గుర్రంవారిపాలెంకు చెందిన వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో వివాహానికి హాజరై కందుకూరుకు తిరిగివస్తూ ఓ అరగంటలో ఇంటికి చేరుతారు అనగా మృత్యు ఒడిలోకి చేరారు... కొందరు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతూ హాస్పిటల్‌లో చేరారు... వారిలో మూడు సంవత్సరాల బాలుడు కూడా ఉన్నాడు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన బంధువులు.

విశాలాంధ్ర-టంగుటూరు : ఓ పెళ్లి వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలు పాలయ్యారు, వారిలో మూడు సంవత్సరాల బాలుడు కూడా ఉన్నాడు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో టంగుటూరు మండలం టి నాయుడుపాలెం జాతీయ రహదారి వర్తి గల ఫ్లైఓవర్ దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి వాహనంలో ఇరుక్కుపోయిన వారిని క్రేన్ సహాయంతో బయటకు తీశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణానికి చెందిన రాయని అరుణ తన కూతురు వివాహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిశ్చయించారు వివాహం జరిపించడానికి బంధుమిత్రులతో కలిసి వివాహం జరిపించి పాల్వంచ నుండి సుమారుగా రాత్రి ఒంటిగంట సమయంలో కారులో కందుకూరుకు బయలుదేరారు. పెళ్లి కుమార్తె మేనమామ తలపనేని వినోద్ కారును డ్రైవింగ్ చేస్తూ టీ నాయుడుపాలెం వద్దకు రాగానే నిద్రమత్తులో కారు రోడ్డుకు ఎడమవైపునకు వెళ్లి అతివేగంగా బోల్తా కొట్టింది. పక్కనే ఉన్న ఫెన్సింగ్ స్తంభాలను బలంగా ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జయింది. కారులో వెనుక భాగంలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. రాయని అరుణ (50), తలపనేని దివ్య (28), గుల్లపల్లి శ్రావణి (22) లు మృతి చెందగా అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. ముందు భాగంలో ఉన్నవారికి సేఫ్టీ బెల్టులు ఉండడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. రాయిని వేణు తలపనేని రామ్ తలపనేని వినోద్‌లను అంబులెన్స్‌లో ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటన గురించి సింగరాయకొండ సిఐడి రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ నిద్రమత్తు అతివేగమే ఈ ప్రమాదానికి కారణమన్నారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

పేకాటరాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర-పర్చూరు: జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు మండలం లోని వీరన్నపాలెం శివారు ప్రాంతంలో గురువారం పోలీసులు మెరుపుదాడి చేసి 18 మంది పేకాటరాయుళ్ళను అదుపులోనికి తీసుకొన్నారు. వారివద్ద నుండి రూ.2,21,400 నగదు, 9 ద్విచక్రవాహనాలు, 18 సెల్‌ఫోనులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు తెలిపారు. బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, బాపట్ల రూరల్ సిఐ శ్రీహరి, పర్చూరు ఎస్సై రమేష్, పోలీసులు సంయుక్తంగా ప్రణాళికా బద్ధంగా పేకాటరాయుళ్ళను అదుపులోనికి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై రమేష్ తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గత కొన్ని రోజులుగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షల సమయంలో పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు పరీక్షలు ముగియడంతో ఆనందంతో కేరింతలు కొట్టారు. సంతోషంగా చివరి పరీక్ష వ్రాసి బయటకు వచ్చారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంతో గెంతులు వేశారు. ప్రభుత్వం పరీక్షలను ఎటువంటి వివాదాలు లేకుండా నిర్వహించింది. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వసతి సౌకర్యాలు కల్పించింది. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, దగ్గరలోని జిరాక్స్ కేంద్రాలను మూయించారు. మండలం లోని అన్ని పరీక్షా కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

జైభీమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ రక్తదానం

విశాలాంధ్ర - బాపట్ల : రక్తదానం ప్రాణాపాయస్థితిలో ఉన్న బాధితుల ప్రాణాలు నిలబెడు తుందని జైభీమ్ భారత్ పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడుగు భరత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గురువారం బాపట్ల ఏరియా వైద్యశాలలో ఓ తల్లికి అనారోగ్య కారణంగా రక్తం అత్యవసరమైన రీత్యా సమాచారం అందుకున్న వెంటనే వెళ్లి రక్తదానం చేశారు. ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు అందు కుంటు న్నారు. ఇప్పటికే 17 సార్లు రక్తదానం చేసిన బడుగు భరత్ 18 వ సారి మరోమారు రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

విస్తృతంగా చైతన్య బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర - బాపట్ల : చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు గుంటూరు పట్టణంలో బ్యాంక్ సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు బాపట్ల జిల్లాలోని రైలుపేటలో కొత్తవారివీధిలో 262వ శాఖను గురువారం ప్రారంభించారు. బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్ పరిస్థితులకు అతీతంగా సమాజంలో అన్నివర్గాల కస్టమర్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు డిపాజిట్లపై అత్యధికంగా 8.60 శాతం వడ్డీ బ్యాంక్ అందిస్తుందని తెలిపారు. విదేశాలలో ఉన్నత చదువుల కోసం బ్యాంకు గడిచిన 2 సంవత్సరాలలో 550 మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు రూ.70 కోట్ల మేరకు విద్యా రుణాలను అందించినదని చెప్పారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, బ్యాంకు గుంటూరు రీజినల్ మేనేజర్ శ్రీ పి.వీరారెడ్డి, బ్యాంకు ప్లానింగ్ మేనేజర్ కె.ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ కృష్ణచైతన్య బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

అంకబాబును పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : సుమారు 50 సంవత్సరాలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సేవలందించిన సీనియర్ పాత్రికేయులు, కనిగిరి ప్రాంతం సిఎస్ పురం గ్రామానికి చెందిన కొల్లి అంకబాబు ప్రమాదవశాత్తు ఇటీవల కాలికి గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న దారపనేని విశ్రాంతి తీసుకుంటున్న అంకబాబును కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారవనేని చంద్రశేఖర్ గురువారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ఎంతోమందికి మార్గదర్శకంగా అంకబాబు నిలిచారని దారపనేని తెలిపారు.

హామీలు అమలు చేయనందుకు కోన క్షమాపణ చెప్పాలి

- నామన శ్రీమన్నారాయణ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి 2019లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అభివృద్ధి చేశానని చెప్పటం హాస్యాస్పదంగా ఉందని జనసేన సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూర్యలంక తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని బాపట్ల వ్యవసాయ కళాశాలను వ్యవసాయ విద్యాలయంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. చివరి ఆయకట్టు భూమి వరకు సాగునీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించి సమస్యను శాశ్వత పరిష్కారానికి చేస్తానన్న హామీ ఏమైందన్నారు.తీర ప్రాంత గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని చెప్పి పరిష్కరించకుండా మరో సారి ఓట్లు అడుగుతున్నారన్నారు. రోడ్లను పునర్మించి మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపి అధికారం వచ్చాక మరిచిపోయారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నియోజకవర్గ ప్రజలను క్షమాపణ కోరాలన్నారు. కల్లబోల్లి మాటలు చెప్పి కోనను ఓడించాలని తెలిపారు. బిజెపి-తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, పీవీ పాలెం మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, హుస్సేన్ బేగ్ (దాదా), పట్టణ నాయకులు ఆరమల్ల సుజిత్, షేక్ కరిముల్లా, షేక్ ఆసిఫ్, షేక్ మున్నా, అన్సారి, నామన శ్యామ్ కుమార్ జనసైనికులు పాల్గొన్నారు.

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి

- టీడీపీ అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెదేపా మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెడుతుందని చీరాల నియోజక వర్గ తెదేపా అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు. తెదేపా కార్యాలయంలో మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధికి బాటలు పరచనున్నట్లు తెలిపారు. వైకాపా పాలనలో పెంచిన విద్యుత్, బస్సు ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, పన్ను పెంపులతో ప్రజల జీవనం కష్టతరం అయ్యిందన్నారు. భాజపా, జనసేన పార్టీల సహకారంతో విజయం సాధిస్తామనే ధీమా వ్యక్తం చేశారు.

- ప్రత్యేక పూజలు

నియోజక వర్గంలోని పాపాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ బాలాంజనేయ స్వామివారిని దర్శించుకుని కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువనాయకులు ఎం గోరీ అమర్ నాథ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, పోలీసు అధికారులకు సూచించారు. గురువారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మద్దిపాడు వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లాల సరిహద్దు చెక్ పోస్టును పరిశీలించారు. అనంతరం మద్దిపాడు మండలంలోని దొడ్డవరం, ఎ. కొత్తపల్లి, లింగంగుంట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

సక్రమంగా అమలు కానీ ఎన్నికల కోడ్

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో ఎన్నికల నియమావళిని అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేయడంలేదు. ప్రభుత్వ, పబ్లిక్ ఆస్తులపై రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, బొమ్మలు, రంగులు, పోస్టర్లు, కటౌట్లు, బ్యానర్లు, హోర్డింగులు వంటి వాటిని తొలగించాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి పన్నెండు రోజులు దాటినప్పటికీ చెత్త సంపద తయారీ కేంద్రానికి వేసిన వైసీపీ రంగులను మాత్రమే అధికారులు తొలగించలేదు.

ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలి

- రేపల్లె ఆర్డీవో హెలా షారోన్

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఎన్నికల నియమావళిని అధికారులు విధిగా పాటించాలని రేపల్లె ఆర్డీఓ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెలా షారోన్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని చెప్పారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. గ్రామాలలో కోడ్ ఉల్లంఘన జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులు ప్రచారాలలో భాగంగా ప్రచార కరపత్రాల పంపిణీలు, ప్రచారాలపై నిఘా ఉంచాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే కార్యక్రమాలను పార్టీలు చేపట్టకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు లేకుండా చూడాలన్నారు. అధికారుల పనితీరుపై ఎప్పటికప్పుడు తన పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ దేవసేన కుమారి పాల్గొన్నారు.

మద్దతుగా నిలవండి...అండగా ఉంటా...

- సజ్జా హేమలత

విశాలాంధ్ర - చీరాల : చేనేత కార్మికులు ఎన్నో సంవత్సరాలనుంచి ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గోడు పట్టించుకునే నాథుడే లేని చీరాల నియోజకవర్గ చేనేత కార్మికులకు అండగా ఉంటానని టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత అన్నారు. దేశాయిపేట పంచాయతి విఘ్నేశ్వర కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జా హేమలత మాట్లాడుతూ చేనేత బిడ్డగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. చేనేతల సమస్యలు చేనేతలకే అర్థం అవుతాయని ప్రజలందరు తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేతలు అధికంగా పాల్గొన్నారు.

ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదు: కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లైసెన్సులు కలిగిన ఆయుధాలు తిరిగి డిపాజిట్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కొత్తగా ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లైసెన్స్డ్ ఆయుధాల డిపాజిట్, లైసెన్సు లేని ఆయుధాలు, ఇతర పేలుడు పదార్థాల స్వాధీనం, వాటి రవాణాను అడ్డుకోవడం, తదితర అంశాలపైన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్‌రెడ్డి, ఏ.ఎస్.పి .కె. నాగేశ్వరరావు, డిఆర్ఓ ఆర్.శ్రీలత, జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణా రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆయన గురువారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలను అందరూ తిరిగి డిపాజిట్ చేసేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లైసెన్సుల జారీ, ఆయుధాల రకాలకు సంబంధించిన వివరాలతో కూడిన రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల మధ్య కామన్ డేటా ఉండాలని ఆయన సూచించారు. లైసెన్సుదారులు చనిపోతే వారి వద్ద ఉన్న ఆయుధాల స్థితిగతులు, రాజకీయ నేపథ్యమున్న ఖైదీలు జైలులో నుంచి ప్రతివారం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కాల్ డేటా వివరాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణ పైన ఇలాంటి ఖైదీలు ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ లైసెన్స్ దారులు తమ ఆయుధాలను డిపాజిట్ చేసేలా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి లైసెన్స్ ఆయుధం పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు చెప్పారు. గుర్తింపు లేని ఆయుధాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇలాంటివి రవాణా జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు. జైలులోని ఖైదీల నేర చరిత్ర, రాజకీయ నేపథ్య వివరాలను కూడా సంబంధిత అధికారుల ద్వారా తీసుకుని అలాంటి ఖైదీల అనుచరుల కదలికలను గమనిస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

మీ సేవకుడిగా పని చేస్తా..

- గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైసీపీ ప్రభుత్వం చేసిన మేలులు గుర్తుంచుకొని వైసీపీకి మరో అవకాశం ఇవ్వాలని గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు అన్నారు. వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న నేను మీ సేవకుడిగా పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గురువారం మండలములోని గనివానిపాడు వాగుమడుగు రేగడిపల్లి అంబాపురం చింతకుంట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ రాజ్యం అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు. ప్రచారాన్ని నిర్వహించేందుకు వచ్చిన అన్నా రాంబాబుకు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని మేలు గుర్తుంచుకొని వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి ఏడుకొండలు వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సూరవరం పెద్ద వెంకటరెడ్డి ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చిరుగురి కోటేశ్వరరావు బంకు కాశయ్య పాతకోట శ్రీనివాస్‌రెడ్డి బాలయ్య పాలూరు వెంకటేశ్వర్లు సర్పంచ్ లక్ష్మీ సాంబ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దామచర్లను గెలిపించుకుందాం

-బీజేపీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్

విశాలాంధ్ర-ఒంగోలు: రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును గెలిపించుకుందామని బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వినర్ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ అధ్యక్షతన ఒంగోలు అసెంబ్లీ సమన్వయ కమిటీ సమావేశం లో రాబోవు సాధారణ ఎన్నికలలోఒంగోలు అసెంబ్లీ నుండి పోటీ చేయుచున్న టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు ని బిజెపి జిల్లా ఎన్నికల కార్యాలయానికి ఆహ్వానించిముఖ్య నాయకులను పరిచయం చేయటం జరిగింది ఈ సందర్భముగా యోగయ్యయాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం రాబోవు సాధారణ ఎన్నికలలో టీడిపి బిజెపి జనసేనల ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి అఖండ విజయం చేకూరే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శివారెడ్డి మాట్లడుతూ జనార్ధనరావు మన పార్టీ అభ్యర్థి గా భావించి విజయం చేకూరే విధంగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఒంగోలు అసెంబ్లీకి పోటీ చేయుచున్న టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో మూడు పార్టీలు సమన్వయ కమిటీ నీ ఏర్పాటు చేసుకుని అందరం కలిసి పనిచేసిన యెడల విజయం తథ్యమన్నారు. బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్మెమ్ శ్రీనివాసరావు. కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి. జిల్లా ఇంఛార్జి రవిశంకర్. రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కల్యాణ్ చక్రవర్తి, పద్మావతి, కోటేశ్వరి, సత్యవతి, ఆంజనేయులు, రాయపాటి అజయ్, సీతారామయ్య, రవి యాదవ్, మురళి యాదవ్, కటారి సుధాకర్ యాదవ్, సింగోతి రాజేష్, వర్మ, చాపల హరికృష్ణ, పెట్లూరి ప్రసదరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సత్యప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా శ్రీ విన్నకోట సత్య ప్రసాద్ ఎన్నికయ్యారు. విన్నకోట సత్య ప్రసాద్ సమీప ప్రత్యర్థి నందనవనం ప్రసాద్ పై 43 ఓట్ల భారీ మెజారిటీతో 4వ సారి ప్రెసిడెంట్గా విజయం సాధించారు. లంబు సాంబయ్య సమీప ప్రత్యర్థి ఇమ్మడిశెట్టి సతీష్పై 9 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

కల్తీ ఆహారానికి పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుం విధించటం జరుగుతుందన్నారు. కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహానీ జరిగితే రూ.10 లక్షల జరిమానా విధించటం జరుగుతుందన్నారు. ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఫోస్టాక్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ కే.సురేంద్ర ,వ్యాపారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల అమలులో నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర-కొల్లూరు : ఎన్నికల నిబంధనల అమలులో ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్య ధోరణిని వీడి కఠినంగా వ్యవహరించాలని కొల్లూరు ఎంపీడీఓ లక్ష్మీకుమారి అన్నారు. గురువారం కొల్లూరు మండలపరిషత్తు సమావేశ మందిరంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యు, సచివాలయ సిబ్బందికి ఎన్నికల నిమయావళి అమలుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నికల ప్రచారం రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, ఫ్లెక్సీలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన పక్షంలో నిబంధనలకు విరుద్ధంగా జరగకుండా అడ్డుకోవాలన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన కార్యకలాపాలలో ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటే వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ పుల్లారావు, ఈఓపీఆర్డీ రవిబాబు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

-ఎమ్మెల్యే బాలినేని

-200 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-ఒంగోలు: నా చివరి శ్వాస వరకు ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ ఏ కష్టమొచ్చిన నేను తోడుగా ఉంటానని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యం బాలినేని నివాసంలో లో 200 మంది ఆర్యవైశ్యులు వైఎస్ఆర్సిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని బాలినేని శ్రీనివాస రెడ్డి,యువ నేత బాలినేని ప్రణీత రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. బాలినేని మాట్లాడుతూ. మొదటినుంచి ఆర్యవైశ్య సోదరు లకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటుంది నేనేనని గుర్తు చేశారు. ఇటీవల ఆర్యవైశ్య సోదరులకు ఆరామ క్షేత్రం లేదు అంటే. వెంటనే అధికారులను విడిపించి స్థలాన్ని అన్వేషించి. కేటాయించడం జరిగిందన్నారు రెండు దశాబ్దాలుగా సమస్యలో ఉన్న గోశాల సమస్య పరిష్కరించనని తెలిపారు. బాబుజీ కాంప్లెక్స్ రెగ్యులరైజేషన్ వారు అడగడం జరిగిందని. అది కూడా పూర్తి చేసామన్నారు. నగరంలో బాబాజీ కాంప్లెక్స్ ప్రారంభించింది దివంగత మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్యని. ఆయన చనిపోగానే మేము నగరంలో రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని గుర్తు చేసుకుంటామని అసెంబ్లీలోనే నేను తెలపడం జరిగిందన్నారు ఆయన క్యాబినెట్లో మంత్రిగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఒక ఆర్యవైశ్య సోదరుడు టిడిపిలో చేరి, కొన్ని మాటలు నన్ను బాధించాయని, టిడిపిలో చేరకపోతే టిడిపి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ నన్ను ఇబ్బంది పెడతాడని, అదే వాసు గెలిస్తే మనకి ఏ పనైనా చేసి పెడతాడని అనటం కొంచెం బాధనిపించింది అన్నారు. ఆర్యవైశ్యులకి ఇంకా మంచి పనులు చేపడతా మని. ప్రతి ఒక్క కష్టపడి ఎన్నికల్లో పనిచేసి గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య నాయకులు డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ. జే కృష్ణ. కారం శెట్టి కిరణ్ తడవర్తి వాసు మునగా కృష్ణారావు. మట్ట హర్ష వైసిపి నాయకులు నగర అధ్యక్షుడు కటారి శంకర్ మాజీ ఎమ్మెల్యే కసుగుర్తి ఆది అన్న. మాజీ పి టి సి సి బ్యాంక్ చైర్మన్ వెంకయ్య గంటా రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: నగరంలో పలు కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. స్థానిక ఎవన్ కన్వెన్షన్ హాలులో టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ కుమారుడి పెండ్లి వేడుకల్లో దామచర్ల పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, యర్రగొండపాలెం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి. పాలకేంద్రం మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురావు రావుల పద్మజ తదితరులు పాల్గొన్నారు.నగరంలోని 9వ డివిజన్ నందు యలవర్తి నాగేశ్వరరావు కుమారుని వివాహ కార్యక్రమంలో నగరంలోని శంకర్ నారాయణ ఫంక్షన్ హాల్ నందు మాదాసు రాంబాబు కుమార్తె వివాహ కార్యక్రమంలో,నగరంలోని 39వ డివిజన్ నందు అబ్బూరి నవీన్ కుమార్ గృహప్రవేశ కార్యక్రమంలో,తూర్పు నాయుడుపాలెం నందు దామచర్ల మాధవి గృహప్రవేశ కార్యక్రమంలో దామచర్ల పాల్గొన్నారు.

సీఏఏ అమలు యత్నాలను అడ్డుకుందాం

◈ఈనెల 30న జరిగే నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

◈సీపీఐ,సీపీఎం, కాంగ్రెస్, లోక్ సత్తా పార్టీల నాయకులు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: రాజ్యాంగ స్ఫూర్తికి తిరోధకాలిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన సీఏఏను అమలు కానికుండా ప్రతి ఒక్కరు అడ్డుకునేందుకు ముందుకు రావాలని, సీఏఏ అమలను నిరసిస్తూ ఈనెల 30వ తేదీన ఒంగోలు నగరంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీ, లోక్ సత్తా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా,లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎస్.కె రఫీ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సయ్యద్ అజీత్ పాషా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతారని పేర్కొన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం వారసత్వ సవరణ చట్టం (సిఏఏ) అమల కోసం నిబంధనలు ప్రకటించటాన్ని వామపక్ష పార్టీలు, లౌకికవాద పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా యన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన, దేశ సమైక్యతకు ప్రమాదకరమైన, ముస్లిం మైనార్టీలను లక్ష్యం చేసుకుని ప్రకటించిన సీఏఏ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2019లో ఆమోదించిన సీఏఏ చట్టాన్ని ప్రజా ఆందోళన వల్ల ఐదేళ్లు మూలన పెట్టి, ఇప్పుడు కొద్ది రోజుల్లో ఎన్ని కలు వస్తుండగా దానిని అమలు పరిచేందుకు నిబంధనల నోటిఫికేషన్ ప్రకటించడం స్పష్టంగా ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు బీజేపీ ఆడుతున్న ప్రమాదకరమైన నాటకంలో భాగమే అన్నారు. ఈ చట్టం వల్ల ఉద్రిక్తతలు, అశాంతి ఏర్పడతాయన్నారు. ఈ చట్టాన్ని అడ్డుకుందామని వామపక్ష, లౌకిక పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించేప్రదర్శనలో ప్రజలు,ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019లో చేసిన పౌరసత్వ సవరణ చట్టం దేశంలోని ప్రజలను మతాల వారీగా విడగొడుతుంది అన్నారు. కుల,మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా దేశంలో పౌరులు అందరూ చట్టం ముందు సమానమేనని చెబుతున్న భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ చట్టం దేశంలో ముస్లిం ప్రజాతికం పట్ల తీవ్రమైన వివక్షను ప్రదర్శిస్తుందన్నారు. దీంతోపాటుగా అస్సాంలో జారీ చేసిన జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్‌సి) నీ దేశమంతటికి విస్తరింప చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు భారతదేశ లౌకిక స్వభావాన్ని నాశనం చేసి, దాన్ని నిరంకుశ హిందూ మత రాజ్యాంగంగా మార్చటానికి ఆర్ఎస్ఎస్ ఎప్పటి నుండో చేస్తున్న ప్రయత్నంలో భాగమే అన్నారు. దీనివల్ల దేశంలోని ముస్లిం ప్రజలకే కాకుండా హిందువులు, ఇతర ప్రజానీకానికి కూడా నష్టం జరుగుతుందన్నారు. ఎందుకంటే దేశంలో 140 కోట్ల జనాభా అంతా తాము భారత పౌరులమేనని నిరూపించుకోవాలన్నారు. ఇప్పటికే ఈ చట్టం పట్ల జెపి వ్యాప్తంగా ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాల్లోని మూలవాసుల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు అన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్ఇతర ప్రతిపక్ష పార్టీలు బిజెపి ప్రభుత్వ దుష్ట చర్యను ఖండిస్తున్నా యన్నారు. కానీ అన్ని విషయాలలో బిజెపికి రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మాత్రం దానికి మద్దతు ఇవ్వటం దుర్మార్గమన్నారు.ఈ చట్టం వల్ల మత ద్వేషాలు ప్రజ్వలితమే కాకుండా దేశంలో మరో పాకిస్తాన్ లాగ మారే ప్రమాదం ఉందన్నారు. ఈ దశలోనే సిఏఏ ను తిప్పి కొట్టకపోతే అమిత్ షా చెప్పినట్లు రేపు దేశమంతా ఎన్ ఆర్ సి అమలుకు నిరాఘంటంగా పునుకుంటుందన్నారు. ఇప్పుడు భారతీయులమైన మనం భారతీయులమైన అని నిరూపించుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూ లైన్ లో నిలుచుని పత్రాలు సమర్పించాల్సి వస్తుందన్నారు.

పత్రాలు లేకపోతే మనమంతా స్వదేశంలో అక్రమ వలసదారుల మవుతామన్నారు. మతా లకతీతంగా ప్రజలంతా ఏకమై పౌరసత్వ చట్టాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సయ్యద్ సర్దార్, సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి,ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ సలార్, సీపీఎం నాయకులు ఎం రమేష్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను
వినియోగించుకోవాలి

- 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి - కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలను వారు ఏప్రిల్ 22వ తేదీ లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. అత్యవసర సర్వీసులలో ఉండే 33 శాఖల ఉద్యోగులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో గురువారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున అత్యవసర సేవలు నిర్వహించాల్సి ఉండడంతో ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేని వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయ వచ్చని చెప్పారు. దీనికోసం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఐదు రోజుల లోగా, అంటే ఏప్రిల్ 22వ తేదీలోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫారం-12(డి) సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా శాఖల వారీగా వివరాలు సేకరించాలని ఉన్నతాధి ,కారులను కలెక్టర్ ఆదేశించారు. పోస్టల్ ఓటింగ్ కేంద్రం, సమయం, తేదీ, ఇతర వివరాలను అనంతరం తెలియజేస్తా మన్నారు. ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేనివారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా ఫారం-12(డి) ద్వారా నమోదు చేసుకునేలా చూడాలని చెప్పారు. ఎస్పీ .పి.పరమేశ్వర్ రెడ్డి, ఏఎస్పి .కె.నాగేశ్వరరావు, డిఆర్ఓ ఆర్.శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి విశ్వేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత వ్యక్తిత్వం వెంకటేశ్వరప్రసాద్ సొంతం :కరణం

విశాలాంధ్ర - చీరాల : ఉన్నత వ్యక్తిత్వం,పరోపకారతత్వం,సేవాగుణంతో పొలవరపు వెంకటేశ్వర ప్రసాద్ సమాజంలో వైద్యులకు గౌరవం పెంచారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.గురువారం కొత్తపేట రావి జయలక్ష్మి, సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో ప్రముఖ వైద్యులు పొలవరపు వెంకటేశ్వర ప్రసాద్ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ మాట్లాడుతూ తండ్రి జగదీశ్వరరావు విద్యారంగానికి, కొడుకు వెంకటేశ్వర ప్రసాద్ వైద్యరంగానికి ఎనలేని సేవ చేసారన్నారు.సామాజిక కార్యకర్తగా, ప్రముఖ వైద్యులుగా ప్రజలకు ఆయన అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని చీరాల పట్టణాభివృద్ధిలో ఆయన సహకారం మరువలేని దన్నారు. తదనంతరం వెంకటేశ్వర ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట ప్రముఖ వైద్యులు జేవీ సుబ్బారావు, చిరంజీవి,ప్రేమ్ చంద్,చైతన్య భారతి కార్యదర్శి భాగి నారాయణ శాస్త్రి,సాంబశివరావు,బ్రహ్మారెడ్డి,జంపాల గంగధరరావు,జంపాల రాజేష్, నీరుకొండ లక్ష్మీ, ఆదిలక్ష్మి, కరణం శ్రీనివాసబాబు,జీవి రామారావు, నాగవిరభద్రాచారి, పొలవరపు జనార్ధనరావు, జగదీష్ పాల్గొన్నారు.